నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

శనివారం 14 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 14, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 12




భూపాలపల్లి మండలం రాంపూర్‌లో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

# సమన్వయంతో పనిచేద్దాం

## సమష్టి కృషే గెలుపునకు మార్గం

8లో

సమన్వయంతో పనిచేయండి. సమష్టి కృషితోనే గెలుపు సాధ్యమని బీఆర్‌ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కార్యకర్తలకు ఉద్బోధించారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడపకూ చేరాయని అన్నారు. వాటిని కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. ప్రజలు అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు. గ్యారెంటీ, వారంటీలతో ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను మీ పాలిత రాష్ట్రాల్లో వాటిని ఎక్కడ అమలు చేస్తున్నారో నిలదీయాలన్నారు.

- జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ)

- ప్రతి ఓటరు గడపకు వెళ్లండి
- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించండి
- గ్యారెంటీ, వారంటీ పథకాలను తిప్పికొట్టండి
- విపక్షాల పాలిత రాష్ట్రాల్లో వాటి అమలు తీరును ఎండగట్టండి
- బీఆర్‌ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- గ్రామాల్లో కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

8లో

పేదింటి బిడ్డను ఆశీర్వదించండి

- నన్ను గెలిపిస్తే ప్రభుత్వం, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తా
- ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటా
- బీఆర్‌ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- ములుగు, గోవిందరావుపేట, చల్వాయిలో విస్తృత ప్రచారం
- ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. ఓట్ల అభ్యర్థన
- పాల్గొన్న రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు

ప్రజలు అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని బీఆర్‌ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం ఆమె గట్టమ్మ తల్లి ఆశీస్సులు తీసుకొని రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు. ములుగు, ప్రేమ్‌నగర్, గోవిందరావుపేట, చల్వాయిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని అన్నారు. ఈ సందర్భంగా స్థానికులు నాగజ్యోతికి చీర, సారెను అందించి దీవెనలందించారు.

- ములుగు రూరల్/గోవిందరావుపేట, అక్టోబర్13



ప్రచారంలో భాగంగా నాగజ్యోతికి చీరెను అందిస్తున్న మహిళలు

# భూపాలపల్లి ఎస్పీగా కిరణ్ ప్రభాకర్

- ఉత్తర్వులు జారీ చేసిన చీఫ్ సెక్రటరీ
- ఇంతకు ముందు హైదరాబాద్ సౌత్, వెస్ట్ జోన్ డీసీపీగా విధులు
- బాధ్యతలు స్వీకరించిన జిల్లా పోలీస్ బాస్

2



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్పీ

# పూల జాతరకు వేళాయె..

- మధ్య పేజీలో

- నేడు ఎంగిలిపూలతో మొదలు
- అంబరాన్ని అంటనున్న బతుకమ్మ ఉత్సవాలు
- తొమ్మిది రోజుల పాటు వాకిళ్లు పూదోటలు
- సంబరాల్లో పల్లెవడుచులు



కృష్ణకాలనీ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ సెంటర్‌లో పూలను కొనుగోలు చేస్తున్న మహిళలు

# గులాబీ బాస్ రాక కోసం..

మధ్య పేజీలో

- సీఎం కేసీఆర్ సభకు చకచకా ఏర్పాట్లు
- 16న జనగామకు ముఖ్యమంత్రి
- ఉమ్మడి జిల్లాలో తొలి ప్రచార సభ ఇదే..
- ఇక్కడినుంచే క్యాంపెయిన్‌కు శ్రీకారం
- సిద్ధమవుతున్న సభా వేదిక, ప్రాంగణం
- పర్యవేక్షిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా



సీఎం కేసీఆర్ సభకోసం ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది